# పిల్లలు మరియు యౌవనస్థులు క్రీస్తును సేవించడంలో ఆనందిస్తారు

## పిల్లలు అవలంబించ గల అత్యుత్తమ మాదిరి-యేసు

పిల్లల వయసులు మరియు వారి ప్రస్తుత అవసరాలకు తగిన కార్యక్రమాలను క్రిందివాటి నుండి ఎన్నుకొండి.

**టీచర్ యొక్క ప్రార్థన :** ప్రియమైన యేసయ్యా, అన్ని ప్రదేశాలలో ఉండి పిల్లలందరిని నీవు ఎల్లప్పుడూ ప్రేమిస్తున్నావు. నీవు వారిపట్ల ఎంత దయగా, ఎంత కనికరంతో మెలగావో మేము కూడా వారితో అలాగే ఉండడానికి మరియు వారినుండి నేర్చుకోవడానికి సహాయం చేయి.

**పిల్లల ప్రార్థన :** ప్రియమైన యేసయ్యా పిల్లలమైన మమ్మల్ని ప్రేమిస్తున్నందుకు వందనాలు. మాతో ఎలా దయగా ప్రవర్తించాలో అందరికీ తెలియజేసినందుకు వందనాలు. నిన్ను సేవించడానికి మరియు నీ ఆజ్ఞల ప్రకారం నడుచుకోవడానికి సహాయం చేయి.

(యేసు) ఆ బిడ్డలను ఎత్తి కౌగిలించుకొని , వారి మీద చేతులుంచి ఆశీర్వదించెను. (మార్కు 10:16)

**ఒక పటం గీయండి :**

సంతోషంగా ఉన్న ఒక చిన్నబిడ్డ పటాన్ని పిల్లలు గీయాలి.

- యేసు పిల్లలను గూర్చి శ్రద్ధవహిస్తాడని ఆ పటం తెలియజేస్తుంది.
- పెద్దపిల్లలు చిన్నపిల్లలకు సహాయం చేయాలి.

ఈ పటాలను తల్లిదండ్రులకు చూపించి, యేసే చిన్నబిడ్డలను చాలా ప్రేమించాడని వివరించాలి. యేసుకు పిల్లలంటే ఎంత ఇష్టమో వారిపట్ల ఎంత శ్రద్ధ చూపించేవాడో మార్కు 10:13-16లో చూడండి. పిల్లల కొరకు ఆ వాక్యభాగంలోని విషయాలను వివరించండి లేదా చదివి వినిపించండి. ఒక వేళ వీలైతే ఒక పెద్దబిడ్డను (అబ్బాయి అమ్మాయి) ఆ కథ చదవమనండి.



**పిల్లలను ప్రశ్నలడగండి :**

- ప్రజలు తమ పిల్లలను యేసునొద్దకు ఎందుకు తెచ్చారు?

  (పిల్లలు జవాబు చెప్పేలా చూడండి)
- చిన్నపిల్లలను యేసు దగ్గరనుండి తీసికెళ్ళిపొమ్మని ఎవరు చెప్పారు?
- తన దగ్గరనుండి చిన్నపిల్లలను పంపివేస్తున్నపుడు యేసుకు ఏమనిపించింది?
- యేసు పిల్లలను గూర్చి ఏం చెప్పాడు?
- మనం యేసును ఆరాధించేటప్పుడు ఆ ఆరాధనలో పిల్లలను కూడ భాగస్తులను చేయడం ఎందువల్ల ప్రాముఖ్యమైనది?

**అభ్యాసం :** ప్రజలు పిల్లలను యేసునొద్దకు తీసుకుని వచ్చినప్పుటి పరిస్థితులు మరియు సందర్భం వివరించండి.

**పిల్లలు :** యేసు శిష్యులుగా నటించాలి లేదా అలా అభినయించాలి.

- ప్రజలు తమ పిల్లలను యేసునొద్దకు తేకుండా చేయడానికి మీరేమి కారణాలు చెప్పగలరు ఉదా!
- యేసు తీరికలేకుండా ఉన్నాడు.
- ఈ పిల్లలు ఆయన మాటలను అర్థం చేసుకోలేనంత చిన్నవారు.
- మా గొప్ప బోధకున్ని మీరు అగౌరవపరుస్తున్నారు.
- యేసు శిష్యులు ఆ సమయంలో ఏమని ఉండొచ్చని పిల్లలు బావిస్తారో ఆ మాటలు వారే స్వంతంగా చెప్పవచ్చు.

**పిల్లలు :** ఇప్పుడు మీరు తల్లిదండ్రులనుకోండి. పిల్లలను యేసునొద్దకు ఎందుకు తెచ్చారో చెప్పండి.

**పిల్లలు :** ఇప్పుడు మీరు యేసు తన దగ్గరికి రానిచ్చిన పిల్లల పాత్ర ధరించండి. యేసును గూర్చి మీరేం అనుకుంటారో చెప్పండి. ప్రజలు యేసునొద్దకు పిల్లలను తీసుకుని వచ్చిన కథ చెప్పండి. (మార్కు 10:13–16)

- ఈ చిన్ననాటికను ఆరాధన సమయంలో పెద్దల ముందు ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి. ఈ విషయం ఆరాధన నడిపించే ముఖ్య నాయకుని సంప్రదించి ప్రదర్శనకు ఏర్పాట్లు చేయండి.
- పిల్లలతో పాటు కొంత మంది పెద్దలు కూడా నటిస్తే, నాటిక చాలా ప్రభావవంతంగా ఉంటుంది.
- పెద్దపిల్లలు చిన్నపిల్లలకు ప్రదర్శనలో సహాయపడాలి.
- పెద్ద పిల్లలు లేదా పెద్దవారు, **తల్లిదండ్రుల, కథకుడు** మరియు **యేసు** పాత్రలు ధరించాలి.
- చిన్నపిల్లలు యేసు **శిష్యులు** మరియు **చిన్నపిల్లల** పాత్రలు ధరించాలి.

**తల్లిదండ్రులు :** పిల్లలను చేతితో పట్టుకుని యేసునొద్దకు తీసుకుని వెళ్తూ "రా మనం వెళ్లి యేసును చూసి వద్దాం" అనాలి.

**కథకుడు :** మార్కు 10:13 చదవండి.

**శిష్యులు :** (యేసు దగ్గర నిలబడి....) పైన అభ్యాసంలో యేసు శిష్యులు కోపంగా ఏమి చెప్పాడో ఆ మాటలు పలకాలి....మీ ఊహను జోడించి, శిష్యులవలె మాట్లాడండి.

**తల్లిదండ్రులు :** శిష్యులతో కోపంగా వాదించాలి మీ స్వంత మాటలను పలకవచ్చు.

**యేసు :** యేసు మార్కు 10:14లో పలికిన మాటలను గట్టిగా పలకాలి. "చిన్న పిల్లలను నా యొద్దకు రానియ్యండి. వారి నాటంకపర్చవద్దు దేవుని రాజ్యంలో ఈలాంటి వారిదే.

**శిష్యులు :** "ప్రభువా నీవు అసలే తీరిక లేకుండా ఉన్నావు. చిన్న పిల్లలతో నీ సమయం వ్యర్థం చేసుకోకు" ఇటువంటివే మీరు స్వంతగా కూడ మాట్లాడవచ్చు.

**యేసు :** మళ్ళీ మార్కు 10:15లోని మాటల గట్టిగా చెప్పాలి. "చిన్న బిడ్డలా దేవుని రాజ్యాన్ని అంగీకరింపని వారు అందులో అసలే ప్రవేశింపలేరు" అంటూ పిల్లలను కౌగిలించుకోవాలి.

**కథకుడు :** మార్కు 10:16 గట్టిగా చదివి నాటిక ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

ఒకవేళ పిల్లలు ఈ నాటికను ఆరాధన సమయంలో ప్రదర్శించినట్టయితే పాఠం మొదటి భాగంలో మార్కు 10:13–16లోని వాక్యభాగంపై ఇవ్వబడిన ప్రశ్నలను గానీ లేదా తాము తయారుచేసుకొన్న ఇతర ప్రశ్నలనుగానీ వారు పెద్ద వారినడగవచ్చు. అలాగే వారు పద్యాన్ని మరియు కంఠత వాక్యాన్ని కూడా పెద్దల ముందు చెప్పవచ్చు.

**కవిత :** కీర్తన 127:1, 3, 4, 5 వచనాలను ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున నలుగురు పిల్లలు కంఠతా చెప్పాలి.

1. యెహోవా ఇల్లు కట్టించనియెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే. యెహోవా పట్టణమును కాపాడనియెడల దాని కావలికాయువారు మేలుకొని యుండుటవ్యర్థమే.

3. కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము గర్భఫలము ఆయన యిచ్చు బహుమానమే.

4. యౌవనకాలమందు పుట్టిన కుమారులు బలవంతునిచేతిలోని బాణములవంటివారు.

5. వారితో తన అంబులపొది నింపుకొనినవాడు ధన్యుడు అట్టివారు సిగ్గుపడక గుమ్మములో తమ విరోధులతో వాదించుదురు.

పెద్ద పిల్లలు చిన్న బిడ్డలను ప్రేమించ విషయంపైగానీ పెద్ద పిల్లలు వారికి సహాయపడే విషయంపైగానీ పాటలను, కవితను లేదా కథను వ్రాయాలి.

**కంఠత వాక్యం :**

- పెద్ద పిల్లలు మార్కు 10:13–15 కంఠస్థం చేయాలి.
- చిన్న పిల్లలు మార్కు 10:14లో యేసు పలికిన మాటలను కంఠస్థం చేయాలి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net